# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 8 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 9-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# 5 గురుకి ఉరే సరి

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ.. ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్ధించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు

-మిగతా 2 లో





## దేశం కోసం పోరాడిన నేతలపై బీజేపీ.. ఆర్ఎస్ఎస్ కుట్ర

- జాతీయ నేతలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే

అహ్మదాబాద్ ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర'

-మిగతా 2 లో

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం



- బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం
- బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
- తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు

-మిగతా 2 లో



## 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ
- స్లాట్ రిజిస్టరేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- తొలి దశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్

-మిగతా 2 లో

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

### పవన్ తనయుడు మార్క్ శంకర్ కు గాయాలు



అమరావతి, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు

-మిగతా 2 లో

## వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు.

-మిగతా 2 లో

## 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీ బీఆర్ఎస్

### టీడీపీ తరవాత తమదే సీనియర్ పార్టీ



- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కేసీఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్

-మిగతా 2 లో




## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

### నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ- వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ

-మిగతా 2 లో



## దేశంలో ఎస్సీ, ఎస్టీ,బీసీల పట్ల వివక్ష

- బీసీలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం
- పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

-మిగతా 2 లో

# 5 గురికి ఉరే సరి

(మొదటి తరువాయి)

చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# దేశం కోసం పోరాడిన నేతలపై బీజేపీ.. ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర

(మొదటి తరువాయి)

సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు.

నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్‌ఎస్‌ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బీఆర్‌ఎస్

(మొదటి తరువాయి)

మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది..

# దేశంలో ఎస్సీ, ఎస్టీ,బీసీల పట్ల వివక్ష

(మొదటి తరువాయి)

ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని

ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

(మొదటి తరువాయి)

గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

# వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

(మొదటి తరువాయి)

కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## 10 నుంచి రిజిస్ట్రేషన్లకు

# స్లాట్ బుకింగ్

(మొదటి తరువాయి)

కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స।గషసశషు.ష।శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

(మొదటి తరువాయి)

నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## తెలుగు పంచాంగం 9/4/2025,బుధవారం



సూర్యోదయం & సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:08
సూర్యాస్తమయం: సాయంత్రం 6:27
తిథి
శుక్ల ద్వాదశి: ఏప్రిల్ 8 సాయంత్రం 6:35 నుండి ఏప్రిల్ 9 రాత్రి 10:55 వరకు
శుక్ల త్రయోదశి: ఏప్రిల్ 9 రాత్రి 10:55 నుండి ఏప్రిల్ 11 ఉదయం 1:00 వరకు
నక్షత్రం
మఖ: ఉదయం 9:57 వరకు
పుబ్బ: ఉదయం 9:57 నుండి ఏప్రిల్ 10 మధ్యాహ్నం 12:24 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: మధ్యాహ్నం 12:17 నుండి 1:50 వరకు
యమగండం: ఉదయం 7:40 నుండి 9:12 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:53 నుండి మధ్యాహ్నం 12:42 వరకు
వర్జ్యం: సాయంత్రం 6:46 నుండి 8:32 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అమృతకాలం: ఉదయం 7:35 నుండి 9:19 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:31 నుండి 5:19 వరకు

## ఫార్మా సిటీ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి ,రైతుల పేర్లు ఆన్లైన్ నమోదు చేయాలి

**మక్కపల్లి స్వరూప, నక్కర్త మేడిపల్లి కోఆపరేటివ్ డైరెక్టర్**



యాచారం,ఏప్రిల్ 08( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫార్మా సిటీ భూసేకరణ కార్యక్రమం లో భూ బాధిత రైతులకు బారి నష్టం వాటిల్లిందని భూములు ఇవ్వకుండానే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, రైతులను భయబ్రాంతులకు గురిచేసే పోలిసుల పహారాలో కంచే ఏర్పాటు చేశారని మండిపడ్డారు. 2013భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం నాలుగు వంతులు ఇవ్వాలని, భూముల పై ఆధారపడిన వృత్తి కూలాలకు నష్టపరిహారం చెల్లించాలని.డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి 121గజాల ఇంటి స్థలం వేంటనే పంపిణీ చేయాలని, భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం, ఇవ్వాలని డిమాండ్ చేశారు.... 2200ఏకరాల భూములలో ఏలాంటి పనులు చేయవద్దని హైకోర్టు వారి ఆర్డర్ వున్న దానిని ధిక్కరించి ఆధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.పేర్కొన్నారు. పట్టా హక్కులు కలిగివున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని.... ఉపయోగపడే పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములలోఈ ప్రాంతంలో కాలుష్య కారక ఫార్మా కంపెనీలు స్థాపించడానికి కాకుండా నిరుద్యోగులకు యువతకు ఉపాధి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.. రైతుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు...

## రాయరావుపేట గ్రామ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
యాదాద్రి భువనగిరి జిల్లా లోని రాయరావుపేట గ్రామ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి ఈ బ్రహ్మోత్సవాలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరుకావాలని ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ చైర్మన్ ఉడత నవీన్ అందచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోలకొండ జయప్రకాష్, తల్లం సురేష్, బుర్ర గంగయ్య, గంగ దారి శంకరయ్య, రంగోలి సత్యనారాయణ, రంగోల్ల వంశీ, రంగోల్ల సతీష్, నాశ బోయిన సాయి, రంగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

---

## జిపి కార్మికులపెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- టంగుటూరి నరసింహారెడ్డి**




ఫరూక్నగర్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫరూక్నగర్ ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ జిపి కార్మికులకు రెండు నెలల వేతనాలు మాత్రమే అకౌంట్లో వేశారని మరో మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే వేయాలని ఆయన ఎంపీడీవో ను కోరారు జిపి కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదు వెంటనే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జిపి కార్మికులకు పర్మనెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన అడిగారు గ్రామపంచాయతీ కార్మికులుగా ఎస్సీ ఎస్టీలు మాత్రమే పనులు చేస్తున్నారు కానీ వారికి పనికి తగ్గ వేతనం లేదని 26 వేల కనీస వేతనాన్ని అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు ఎంపీడీవో గారు మాట్లాడుతూ మీరు పెట్టిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతానని త్వరగా మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి మిగతావన్నీ కూడా ప్రభుత్వ పరిధిలోవి కాబట్టి వాటిని ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య శాతవి డివిజన్ ఉపాధ్యక్షులు కె రాజు నాయక్ శంకర్ నాయక్ జిపికార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



భువనగిరి,ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)
జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు. త్వతరిగతిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో చేసిన కాంట్రాక్టర్ ను ఫోన్ లో సంప్రదించి మిగతా పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని పనులు పూర్తి చేయాలని తెలిపారు.

## యాదగిరీశుడికి ఏకాదశి లక్ష పుష్పార్చన



యాదాద్రి,ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో మంగళవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని లక్ష పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చక బృందం, వేద పండితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సుమారు రెండు గంటలపాటు లక్ష పుష్పార్చన పూజా పర్వాలు కొనసాగాయి. ఇందులో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## వీహెచ్పీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గిరిప్రదక్షిణ



భువనగిరి, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం ఉదయం రాయగిరి స్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కొండ చుట్టూ ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. విహెచ్పి భువనగిరి జిల్లా సత్సంగ్ ప్రముఖ్ పెద్దగాని శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన చేస్తూ కొండ చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాములు స్వామీజీ, గడ్డమీది చంద్రం, వెంకటేష్, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలి





- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.
- పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలోని మూడు గ్రామాలు.
- ఇప్పటికే పని మొదలు పెట్టిన అగ్రి, హార్టీ కల్చర్ అధికారులు
- పైలట్ ప్రాజెక్టును సక్సెస్ చేయడానికి త్వరలో కోర్డినేషన్ కమిటీ.
- రైతులను ఉద్యాన వన పంటల వైపు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి.
- ఉద్యాన వన పంటలకు రాయితీలపై యాత్రపరికరాలు, డ్రిప్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

హైదరాబాద్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మూడు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సాగువిస్తీర్ణం పెంచాలని సూచించారు. దానికి సంబంధించి రైతు కమిషన్ కార్యాలయంలో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తోపాటు మెంబర్ సెక్రెటరీ గోవిందు వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, నాబార్డ్ అధికారులు, కమిషన్ డీఏవో సంధ్యారాణి, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, ఎన్జీవోల ప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి పైలట్ ప్రాజెక్టు యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడెం, మొండి గౌరెల్లి, చౌదరి గూడ గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి కావాలి అనేది గుర్తిచడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం, నీటి వనరులు తక్కువగా ఉంటాయి కాబట్టి నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల సాగుచేయాలని సూచించారు. దానికి తగ్గట్టుగా అధికారులు రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. %ఫీూ% లను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలన్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా కూరగాయలు ఆకుకూరలు పండ్లు పూలతోటల సాగు విస్తీర్ణం పెంచే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఒకటిరెండు రోజుల్లో అధికారుల కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖల తోపాటు మార్కెటింగ్, నాబార్డు, ఎన్జీవో ప్రతినిధులు ఉండనున్నారు. రైతు కమిషన్ నుండి ఒక అధికారికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఈ కమిటీ రంగారెడ్డి జిల్లాలో యాచారం మండలంలోని మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు విజయవంతం చేయడానికి పనిచేయనుంది.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేత




భువనగిరి,ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్ )
భువనగిరి మండలం నందనం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కేశవరావ్ జాదవ్ అవార్డు గ్రహిత రావి సురేందర్ రెడ్డి విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యా యులు పంతంగి రవీందర్, ఉపాధ్యా యులు కవిత, భ్రమరాంబ, యూత్ సభ్యులు పరుశరామ్, అనిల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా స్వామివారి రథోత్సవం



**బీబీనగర్లా,ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవాన్ని మంగళవారం తెల్లవారుజామున అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. స్వామివారి ప్రధానికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కం లక్ష్మయ్య కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అశోక్ ను పరమార్శించిన

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యండి షానూర్ బాబా**



**భువనగిరి, ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుక్క అశోక్ ద్వితీయ కుమారుడు సుక్క సాయి ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ ప్రమాదాన్ని గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం అశోక్ ఇంటికి వెళ్లి వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చింతలపాలెం ఎస్సై..!




**చింతలపాలెం, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బాధితుడి దగ్గర 15 వేలు లంచం డిమాండ్ చేస్తూ చింతలపాలెం ఎస్సై అడ్డంగా బుక్ అయిన అంతిరెడ్డి. ఫిర్యాదు దారుడి సమాచారం మేరకు అతని వద్ద 15 వేల రూపాయలు డిమాండ్ చేసి పది వేల రూపాయలకు ఒప్పందం. లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారంతో ఏసీబి అధికారులకు దాడులు నిర్వహించి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరణ.



**ఆమనగల్లు, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ లో న్యాయవాది మహమ్మద్ ముజ్తబా అలీ పై ఆదివారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు బహిష్కరించారు. గత రెండు రోజుల కింద హైదరాబాదులోని న్యాయవాదిపై దుండగులు విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే ఏర్పాటు చేసి విచారణ జరిపి నిందితులకు శిక్ష విధించేల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమనగల్ బారసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు సరికావుఅన్నారు. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్స్ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, బండెల సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడ సంస్కృతిక కార్యదర్శి శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్ తదితరులున్నారు.

## ప్లాస్టిక్ బియ్యం కాదు పోర్టిఫైడ్ బియ్యం.









**కల్వకుర్తి, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదు పోర్టిఫైడ్ బియ్యమని కల్వకుర్తి తహశిల్దార్ ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం లో ఒక క్వింటాలుకు ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కలుపుతారని తెలిపారు. పోర్టిఫైడ్ బియ్యం గురించి అవగాహన కల్పిస్తూ మైక్రో న్యూట్రిషన్ సప్లిమెంట్స్,ఫోలిక్ యాసిడ్,విటమిన్ బీ 12, ఐరన్ కు సంబంధించిన పోషక విలువలు ఉంటాయని, బియ్యం కడిగేటపుడు ఇవి నీటిలో పైకి తేలుతాయని, అనంతరం కొద్దిసేపటికి కరుగుతాయని తెలిపారు.దొడ్డు బియ్యం ఎక్కువగా ఎవరు తినకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలతో కూడిన అవగాహన రాహిత్యమని తెలిపారు. రేషన్ లబ్ధిదారులు ఇవి ప్లాస్టిక్ బియ్యం అనుకొంటున్నారని విటమిన్ల లోపం లేకుండా ఇవి తప్పక తినాలని సూచించారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## ఆరోగ్యంగా ఉండాలంటే రోజు అరగంట నడక అవసరం

**-పిల్లలకు చదువుతో పాటు ఆటలు అవసరం**
**-వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత**




**వనపర్తి,ఏప్రిల్ 08( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ రోజు ఉదయం సాయంత్రం అరగంట వాకింగ్ చేయాలని, పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు కొంత ఆనందాన్ని పంచాలని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వాసవి వనిత క్లబ్ వనపర్తి గోల్డ్ వారి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో సమావేశము నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎమ్.ఆర్ సునీత,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బి రజిని, డిహెచ్ఎంఓ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల ఉత్తరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ మన ఆరోగ్యం మంచిగా ఉండాలి అంటే ప్రతిరోజు ధ్యానం ఉదయం నడక తప్పనిసరిగా చేయాలి అని సూచించడం జరిగింది మన పిల్లలను మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా పిల్లలను గమనిస్తూ ఉండాలని, వారికి ఆటపాటల మీద కూడా కొంత శిక్షణ ఇవ్వాలని సూచించడం. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిగుళ్లపల్లి శ్రీనివాసులు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ జోన్ చైర్మన్ కొండూరు నవీన్. సెక్రెటరీ కే బుచ్చయ్య కోశాధికారి ఏ మధుసూదన్ ఆర్యవైశ్య పట్టణ కన్వీనర్ పూరి బాలరాజు బచ్చు రాము వనితా క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి సువర్ణ సెక్రెటరీ కొంపల్లి రజిత భార్గవి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షురాలు భాగ్యమ్మ సంధ్య మాధవి రాజశేఖర్ నరసింహస్వామి నవీన్లు పాల్గొన్నారు.

## కామన్ మ్యాన్ ఇంట్లో కలెక్టర్ సహపంక్తి భోజనం

**– ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం**
**భోజనం దళితుల ఇంట్లో కలెక్టర్ భుజించారు**



**కొత్తకోట, ఏప్రిల్ 8( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తకోట మండలం ముమ్మళ్లపల్లిలో ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో చేసిన భోజనాన్ని ఓ నిరుపేద దళిత ఇంటిలో వనపర్తిజిల్లా కలెక్టర్ మంగళవారం సహపంక్తి భోజనం భుజించారు.గ్రామాల్లో ప్రజలందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి ని ఆయన అన్నారు.ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కొత్తకోట మండల పరిధిలోని ముమ్మాల్లపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముమ్మాల్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అదే గ్రామానికి చెందిన అడ్డాకుల చరమందా, లక్ష్మి గృహాన్ని సందర్శించి, వారికి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న సన్నబియ్యం అందిందా లేదా అని ఆరా తీశారు. అప్పటికే సన్న బియ్యం తీసుకున్నామని సదరు కుటుంబ సభ్యులు బదులిచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని స్థానికులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గ్రామాల్లో ప్రజలు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో, కలిసికట్టుగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా కుల వివక్ష చూపించడం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న 19వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ సందర్శించి రేషన్ కార్డుదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజు గంధం, ముమ్మాళ్ళపల్లి గ్రామస్తులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**అచ్చంపేట, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట నియోజకవర్గంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణపై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. అయితే, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ ఎమ్మెల్యే వంశీకృష్ణను గట్టిగా సమర్థిస్తూ, ఆయన అభివృద్ధి కృషిని ప్రశంసించారు. డాక్టర్ వంశీకృష్ణ తన పదవీకాలంలో అచ్చంపేట అభివృద్ధికి దోహదం చేస్తూ, ప్రతి సంవత్సరం ?100 కోట్లకు పైగా నిధులను సమకూర్చారని మల్లికార్జున్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, గత పది సంవత్సరాల్లో సాధించని అభివృద్ధిని కేవలం 15 నెలల్లోనే సాధించిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన మల్లికార్జున్, అచ్చంపేట అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ప్రజలు నిరాధార విమర్శలకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, డాక్టర్ వంశీకృష్ణ నియోజకవర్గంలో అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల పనులు ప్రారంభమవడం, ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుందని ఆశిస్తున్నారు. మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో కనుమరుగవుతుందని అంచనా వేశారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, ఇంద్రమ్మ ఇల్లు, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ యువ కిరణాలు, సన్నబియ్యం పథకం వంటి కార్యక్రమాలను ప్రజల సంక్షేమానికి నిదర్శనంగా పేర్కొన్నారు. జిల్లా నాయకులు కాసన్న యాదవ్, పవన్ రాజగోపాల్, జబ్బు వెంకట్, కృష్ణ నాయక్ తదితరులు డాక్టర్ వంశీకృష్ణకు మద్దతు ప్రకటించారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## వెల్దండలో మంటలు.. హరితహారం మొక్కలు బూడిద



**వెల్దండ, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రానికి సమీపంలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి పక్కన మంగళవారం మంటలు చెలరేగాయి. ఓ వ్యవసాయ పొలంలో మొదలైన మంటలు క్రమంగా రోడ్డుకు చేరుకుంటూ విస్తరించాయి. మంటల తీవ్రతతో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన పలు మొక్కలు బూడిదయ్యాయి. దారిలో వెళ్లిన ప్రయాణికులు దీనిని గమనించి వెంటనే మండల ప్రజా పరిషత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన స్థానిక ఎంఈఓ లక్ష్మణ్ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అధికారులు స్పందించి మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టారు.

## నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి'



**చౌటుప్పల్ I ,ఏప్రిల్ 8 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్డు అసిస్టెంట్లు, చౌటుప్పల్, నారాయణపురం మండల పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఈజీఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయులమంతా కలుసుకున్నా వేళా
అలనాటి స్మృతులు తలచుకున్నావేళా

మధురాను రాగాలు పంచుకున్నా వేళా
ప్రేమానురాగాలను పెంచుకున్నా వేళా

గురు-శిష్యులము కలుసుకున్నా వేళా
మా బాగోగులను తెలుసుకున్నా వేళా

కులాలను మతాలను క్రూలదోసినము
సంపాదన యెంతో మరిచిపోయినము

రాకపోకలను మేము ఎదిరించినాము
దూరాలను లెక్కించకా ఒక్కటైనాము

గురువులం మేం ఆత్మీయ శిష్యులము
హైతాబాదులోన విద్య నభ్యసించాము

మద్దూర్ గ్రామ విద్యార్థులమ్
సోలిపేట గ్రామ విద్యార్థులమ్

రుద్రారము గ్రామ విద్యార్థులమ్
చందనవెల్లి గ్రామ విద్యార్థులమ్

పెద్దవేడు గ్రామ విద్యార్థులమ్
దామర్లపల్లి గ్రామ విద్యార్థులమ్
నాందార్ఖాను పేట విద్యార్థులమ్

సాయిరెడ్డి గూడ విద్యార్థులమ్
మంచన్ పల్లి గ్రామ విద్యార్థులమ్

రంగారెడ్డి జిల్లాలో విద్యార్థులమ్
షాబాదు మండలపు ఆవాసులమ్

స్నేహానికి వేదిక మా బాల్యానికి గీతికా
పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పది వసంతాలు మనకు నిండినయంటా
పదిలంగా మన బ్రతుకులు సాగినవంటా

కలిసి ఉంటేనే కలదు సుఖము అంటారు
చదువుకుంటేనే కలదు భవితా అంటారు

ఆహ్లాదము మన ఆత్మీయ సమ్మేళనము
సమతామమతా పెంచే శుభ సందేశము

డా"జోగు కృష్ణయ్య
రంగారెడ్డి జిల్లా



# షాద్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

-ముంతాజ్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఘనంగా ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో చిన్నారులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసిన ఫిలిం సెన్సార్ బోర్డు.మెంబర్ శ్రీ టీ.వీ.రంగయ్య



**షాద్ నగర్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చిన్నారులకు ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ను ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది.ప్రిన్సిపాల్ తమ పాఠశాల సాధించిన విజయాలను ఘనతను తెలియజేయగా

ఈ విద్యా సంవత్సరం తమ తరగతులను పూర్తి.చేసుకుని పైతరగతులకు వెళుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే పేరుతో చిన్నారులకు సర్టిఫికెట్ ప్రదానం చేసి వారికి ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగ్ టీ.వీ.రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ముందు ముందు బాగా చదివి గొప్ప వారు కావాలనే స్ఫూర్తిని ఇస్తాయని విద్యతో పాటు సమాంతరంగా క్రమ శిక్షణ సంస్కారం ,దేశభక్తి లాంటి జాతీయ భావాలు మానవీయ విలువలను కూడా చిన్నారులకు అలవాటు చేయాల్సిన అవ సరముందని అందుకు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు చొరవ చూపాలని అప్పుడే వారింజీవితం లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఉత్తమ పౌరులుగా రూపొందుతారని చెలియజేశారు.ఈ సందర్భంగా యూ కేజీ నుంచి ఒకటవ తరగతికి ఐదవ తరగతి నుంచి 6 వ తరగతి వచ్చే చిన్నారులకు సర్టిఫికెట్స్ ,ప్రశంసా పత్రాలను అందించారు.వారితో పాటు హాజిపల్లి మాజీ సర్పంచ్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సింగారం శ్రీనివాస్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ శివ, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరము పోస్టర్ ఆవిష్కరణ




**పిఠాపురం, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బుధవారం ఉదయం 8గంటల నుండి సహృదయ మిత్రమండలి వ్యవస్థాపకుల్లో ఒకరైన కీర్తిశేషులు టి.వి.ఎల్ నరసింహారావు 3వ వర్ధంతి సందర్భంగా సహృదయ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి నిర్వహణలో త్రీనీటి లూథరన్ సెర్చ్ ఆవరణలో జరగబోయే వైద్య శిబిరము డాక్టర్ పి.ఎన్.రాజుచే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, తమ పాత రిపోర్ట్స్ మరియు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని మిత్రమండలి సభ్యులు కోరారు. ఇతర వివరాలకు సి.హెచ్.సతీష్ ను ఈ నెంబర్లలో 7989928289, 9347582057 సంప్రదించాలన్నారు.

# ఉద్యోగాల్లోకి మరో 60 మంది మహిళలు

- ఐక్యత ఫౌండేషన్
- టాస్క్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు



**తలకొండపల్లి, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఐక్యత ఫౌండేషన్ తీసుకుంటున్న చొరవల ఫలితంగా ఉద్యోగాల్లోకి అడుగుపెడుతున్న మహిళల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటికే దాదాపు 200 మంది మహిళలు వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందగా, తాజాగా మరో 60 మంది ఇంటర్వ్యూలను విజయవంతంగా పూర్తిచేశారు. వీరిలో 14 మంది వెంటనే ఉద్యోగాల్లో చేరారు. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "మహిళలు కుటుంబానికి ఆర్థికంగా సహాయపడే స్థాయికి చేరాలన్నదే మా లక్ష్యం. ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూకు నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్, మాదాయపల్లి, చౌదర్పల్లి, మెదక్‌పల్లి, జంగారెడ్డి పల్లి, తాండ్ర, మాచర్ల, పెద్దాపూర్, కర్కల్‌పాడు, ఆమనగల్, కడ్తాల, పంజుగుల, సిలార్పల్లి గ్రామాల నుండి మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు" అన్నారు. ఇంటర్వ్యూకు హాజరైన 60 మంది మహిళల్లో 14 మందిని అదే రోజు ఉద్యోగాలకు ఎంపిక చేశామని, మిగిలినవారు వచ్చే వారం రోజుల్లో కంపెనీలో చేరనున్నారు అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న మహిళలు తమ కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కలిగించడంతో పాటు స్వావలంబన సాధించారని వివరించారు. 'మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి. వారికి ఉపాధి కల్పించేందుకు మా వంతు సహకారాన్ని ఇవ్వడంలో గర్వంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుంది" అని రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, రవి యాదవ్, శ్రీపతి మహేష్, శీను, కళ్యాణ్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం అత్యవసర సమావేశం...





**హైదరాబాద్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అత్యవసరం మంగళవారం జరిగింది. రాష్ట్ర కార్యాలయం జేబీఎస్ యందు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఏమిటంటే ఏప్రిల్ 11, 2025 మహాత్మ జ్యోతిబాపూలే సెలబ్రేషన్ గురించి, రాష్ట్ర మహాసభ విజయవంతం చేయడం గురించి, చర్చించడం జరిగినది. అదే సమయంలో రాష్ట్ర కమిటీ సభ్యులను వివిధ జిల్లాలకు బాధ్యులను చేస్తూ మరియు గ్రేటర్ హైదరాబాద్ జోన్ మరియు రంగారెడ్డి రీజియన్ కలుపుకొని ఈ యొక్క మూడు రీజియన్లకు సంబంధించి ప్రచార కమిటీ చైర్మన్ గా సంపత్ కుమార్ ను, వైస్ చైర్మన్ గా నవీన్ గౌడ్ ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకటించడం జరిగినది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

**వెల్దండ, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితేం హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు పెద్దాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు రాగా, అదే సమయంలో గ్రామానికి మలుపు తిప్పుతుండగా బస్సు అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ప్రవీణ్, గోపికృష్ణలిద్దరికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పోలీసులు ఇద్దరినీ కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న ప్రవీణ్ ఆరోగ్యం విషమించడంతో ఆసుపత్రిలోనే మృతిచెందాడు. ఈ ప్రమాదంపై ప్రవీణ్ బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ బాలస్వామిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## సన్న బియ్యం పంపిణీ.. నిరుపేదల పాలిట వరం

**-యాస నరసింహారెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాస నరసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ జరుగుతుందని, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకట్ రెడ్డి, పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు




**లక్షెట్టిపేట, ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచిర్యాల జిల్లా,లక్షెట్టిపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారి దాహార్తి తీర్చేందుకు కార్యాలయ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు అధనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు.స్థానిక కరిమల వాటర్ ప్లాంట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దిలీప్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం.. రెవెన్యూకు కొత్త ఊపిరి

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుంది
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా
- 10,954 మంది జీపీవోల నియామకంతో గ్రామ స్థాయిలోనే రైతులకు రెవెన్యూ, పౌర సేవలు
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన సందేహాలకు గురికావద్దు
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం, డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- హైదరాబాద్ లో జరిగిన రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి వస్తున్న భూ భారతి చట్టం రెవెన్యూ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరగడంతో పాటు రెవెన్యూ సేవలు, పౌర సేవలు చేరువ అవుయన్నారు. అలాగే రెవెన్యూ ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా లభించిందన్నారు. గ్రామీణ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం వలన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. మంగళవారం రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కె.రామకృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు కూడా పునరేకీకరణ కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి జీపీవో (గ్రామ పరిపాలన అధికారి) లుగా వస్తున్న పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే జీపీవోలకు కూడా పదోన్నతులు వస్తాయన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కూడా ఇతర ప్రభుత్వ ఉద్యుగులందరికీ వచ్చిట్లుగానే కామన్ సర్వీస్ తో పాటు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ అంచెలంచెలుగా బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తాయన్నారు. రెవెన్యూ ఉద్యోగులు రైతులకు మేరుగైన సేవలను అత్యంత పారదర్శకంగా అందించాలన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే%శీ%దుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. అలాగే రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకునేందుకు అన్ని స్థాయిలలోని రెవెన్యూ ఉద్యోగులు సంఘటితం కావాలన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలో నియామకం చేస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను దశల వారిగా పరిష్కరించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఇటీవల జేఏసీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసి వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించడం జరిగిందన్నారు. తమ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గంతో పాటు రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రభుత్వ పెద్దలలందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ సాదించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని లచ్చిరెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

**నిర్వీర్యం నుంచి పునర్నిర్మాణం దిశగా...**
రాష్ట్రంలో కొద్ది నెలల కిందటి వరకు రెవెన్యూ ఉద్యోగుల భవిష్యత్తు, రెవెన్యూ వ్యవస్థ ప్రశ్నార్థకంగా ఉండేదని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ అన్నారు. గతంలో నిర్వీర్యమైన రెవన్యూ వ్యవస్థ నేడు పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుందన్నారు. గ్రామానికి బొడ్డు రాయివలే ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యానికి అంగీకారం తెలిపిన కొందరు ఉద్యోగ సంఘాల నాయకుల బాధ్యత రాహిత్యం కారణంగానే రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ విచ్ఛిన్నమైందన్నారు. గ్రామ స్థాయిలో లేకుండా పోయినది అనుకున్న గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ ఇప్పుడిప్పుడే పురుడు పోసుకుంటుందన్నారు. నాడు కోల్పోయిన ఉద్యోగాలకు రెట్టింపు సంఖ్యలో భూ భారతి చట్టం ద్వారా కొత్తగా జీపీవోల రూపంలో సుమారు 11వేల ఉద్యోగాలను సృష్టించుకొని మన రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు.

**సమస్యలకు దశల వారిగా పరిష్కారం..**
ప్రభుత్వ ఉద్యోగుల పట్ల అత్యంత కఠినమైన జీవో 317 లో నిబంధనలను సడలించుకోగలిగామని, మనం ఒక్కో సమస్యని పరిష్కరించుకుంటూ పోతుంటే నాడు మన రెవెన్యూ వ్యవస్థను తాకట్టు పెట్టినోళ్లే నేడు రోజుకో సమస్య సృష్టిస్తున్నారని తెలంగాణ తహసీల్దార్ల సంఘం అధ్యక్షులు రాములు అన్నారు. మనతో పాటు కలసి రావాల్సింది పోయి కొందరు సోకాల్డ్ ఉద్యోగ సంఘం నాయకులు లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారన్నారు. ఓ పది మంది పోగై మీడియా ముందు కూర్చొని మన సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తుండటం విచాకరం అన్నారు. వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

**రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు ...**
గతంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం మంచి రోజులు వస్తున్నాయని టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అన్నారు. గతంలో భార్యాభర్తలుగా ఉన్న ఉద్యోగులను సైతం చెట్టుకొక్కరు, పుట్టకొక్కరు అన్నట్లుగా పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. గతంలో వీఆర్వో, వీఆర్ఏల ఉద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. కానీ మన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు.%చీ% జేఏసీ ప్రయత్న ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలు నెరవేరుతున్నాయన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు.

**కోల్పోయిన హక్కులను సాదించుకున్నాము...**
గత ప్రభుత్వ హయాం లో రెవెన్యూ ఉద్యోగుల హక్కులను కోల్పోయారని
వీఆర్ఓల సంక్షేమ సంఘం అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రెవెన్యూ ఉద్యోగుల హక్కులతో పాటు రైతుల భూ హక్కులకు న్యాయం జరుగుతుంది. కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు అమలు చేయుట, పూర్వ వీఆర్ఓల సీనియారిటీ సర్వీసు, పదోన్నతులు లచ్చిరెడ్డి అన్న ఆధ్వర్యంలో సాదించుకుందాం. వీఆర్ ఓ ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభలో ప్రముఖ వాగ్గేయకారుడు, తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, రచయిత ఏపూరి సోమన్న ఆట పాటలు సభికులను ఉర్రూతలూగించాయి. ఈ సభలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళన సభలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, డీఆర్వో వెంకటా చారి, వివిధ జిల్లాల్లో పని చేస్తున్న ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేష్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావుతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, పూర్వ వీఆర్ఓలు, వీఆర్ఏలు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు బాసట

**- రాజీవ్ యువ వికాసం**
**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నిరుద్యోగ సమస్యను దృష్టిలో ఉంచుకొని, యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక లిరాజీవ్ యువ వికాసం పథకాన్నిలి ప్రారంభించింది. అన్ని కార్పొరేషన్లకు సంబంధించి మార్గదర్శకాలను ఇప్పటికే విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ లిసి. నారాయణ రెడ్డిలి వివరించారు. మంగళవారం టెలీ కాన్ఫరెన్స్‌లో పథకం అమలుకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, లిరేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డులి ఉంటే దరఖాస్తు చేసుకోవడానికి సరిపోతుందని తెలిపారు. లిఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని, అందరూ సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దరఖాస్తుల గడువును లిఈ నెల 14వ తేదీ వరకులి పొడిగించినట్లు ప్రకటించారు. అన్ని లిమున్సిపాలిటీలు, ఎంపిడిఓ కార్యాలయాల్లోలి ఆఫ్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ పథకానికి లి పిడి డిఆర్డిఏ మరియు ఈడీ ఎస్సీ కార్పొరేషన్‌లిలి అధికారులు నోడల్ అధికారులుగా ఉంటారని, బ్యాంక్ మేనేజర్లతో కలిసి లిప్రత్యేక ఒరియంటేషన్ కార్యక్రమాలులి నిర్వహించాల్సిందిగా సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా, లిఇందిరమ్మ ఇండ్లలి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లిలేఅవుట్ రెగ్యూలరైజేషన్ (ఎల్.ఆర్.ఎస్.)లి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఇది వారికీ ఆర్థికంగా బలోపేతం కలిగించే కార్యక్రమంగా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ పథకం యువతకు కొత్త ఆశలను నింపుతూ, వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక మంచి మార్గం అవుతుందని భావిస్తున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**పాపన్నపేట, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన లక్ష్మీ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన ముమ్వ సుబ్బారావు (64) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తు జీవనం సాగి స్తున్నాడు ఇతని కుమారుడు గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందడు కాగా మృతుడి భార్య వీరమని గత కొన్ని రోజుల క్రితం పక్షవాతంరాగా ఇదే విషయమై ఇంట్లో బాధపడుతూ మనస్థాపం చెందిన అతను గత ఆదివారం ఇంట్లో నుండి బయటకు వెళ్లి గ్రామ శివారులోని రేకుల షెడ్డు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అతడు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు బంధువుల ఇంటికి వెళ్ళడేమో అని వెతకలేదు. మంగళవారం రేకుల షెడ్డు వైపుగా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి కుటుంబీకు సమాచారం అందించారు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు మృతుడి కొడుకు సాయిచంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

## నేడే... పావన గ్రామం పామాపురంలో...
## ఆదర్శ ఉపాధ్యాయులు గవిని రాంరెడ్డి పదవీ విరమణ అభినందన సభ....

**- రాష్ట్రం నలుమూలల నుంచి హాజరుకానున్న టిఆర్టిఎఫ్ నేతలు, అభిమానులు...**



**మహబూబ్ నగర్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహామహులకు జన్మస్థలమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రస్తుత వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలం పావన గ్రామం, పామాపురంలో కీర్తి ప్రతిష్టలు కలిగిన పుణ్య దంపతులు కీర్తిశేషులు శ్రీమతి పటేల్ బుచ్చమ్మ పటేల్, పటేల్ బాలకృష్ణారెడ్డి గార్ల నోముల పంటగా నాలుగవ సుపుత్రునిగా ఒకటవ తేదీ, సెప్టెంబర్ 1963 లో గవిని రాంరెడ్డి జన్మించడం జరిగింది. గత సంవత్సరం సెప్టెంబరు ఒకటో తేదీన షాషాపు గుట్ట మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో గవిని రాంరెడ్డి పదవి విరమణ పొందడం జరిగింది. ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దిన మహా విద్యాదాత గవిని రాంరెడ్డి. ఇక వారి బాల్యం విషయంలోకి వస్తే చదువుల తల్లి చల్లని చూపుతో పామాపురంలోనే ఓనమాలు దిద్దుకున్నారు. ప్రాథమికోన్నత విద్యను కూడా అక్కడే పూర్తి చేసి ఉన్నత పాఠశాల విద్యను మిరాశి పల్లి లో చదివి వనపర్తి లో ఇంటర్ వరకు విద్యను అభ్యసించారు. అనంతరం బిఎ విద్యాభ్యాసం చేసి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పీజీ కోర్సును పూర్తి చేశారు. ఆల్ మదీనా కాలేజీ నుండి బిఈడి ని పూర్తి చేశారు. అనంతరం ఆత్మకూరు వాస్తవ్యులైన శ్రీమతి లక్ష్మీదేవమ్మ శ్రీ నరసింహ రెడ్డి పుణ్య దంపతుల కూతురు గీతాదేవితో గవిని రాంరెడ్డి కి వివాహమైంది. గౌని రేవంత్ రెడ్డి, గౌని అనూష రెడ్డిలు వీరి సంతానం. ఇదిలా ఉండగా వృత్తిపరమైన విషయాలకు వస్తే జూలై రెండవ తేదీ 1990 సంవత్సరంలో పాలమూరులోని రామకృష్ణ గురుకుల విద్యాలయంలో పంతులు కొలువుకు శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ ఒకటో తేదీ 1993న గ్రాంట్ ఇన్ ఎయిడెడ్ పర్మినెంట్ పోస్ట్ కు అదే స్కూల్లో ఎంపిక కావడం జరిగింది. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థానంలో నిలిపారు. సాంఘిక శాస్త్ర బోధనతో సామాజిక అంశాలను నేర్పడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన గొప్ప గురువే కాదు విద్యార్థులందరికీ ఒక మార్గదర్శి తరగతి గదిలోనే ప్రపంచాన్ని చూపించి నేర్పించిన పాఠాలు అక్షర సుగంధ సుమాలతో కూడిన మణిహారాలు గవిని రాంరెడ్డి శిష్యులు ఈరోజుకు మరువలేదు. ఇది ఇలా ఉండగా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని గవిని రాంరెడ్డి 2012 సంవత్సరంలో అప్పటి మంత్రి ఆయన శ్రీమతి డికె అరుణ కరకమముల మీదుగా ప్రభుత్వం చే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును కూడా అందుకున్నారు. 2021 సంవత్సరంలో గ్లోబల్ టీచర్ ను అందుకోవడమే కాకుండా, ఏప్రిల్ 14వ తేదీ 2024 లో స్వర్ణ లక్ష్మణరావు సాహిత్య మరియు సేవా సంస్థ ద్వారా జాతీయస్థాయి జీవన సాఫల్య పురస్కారాన్ని నిజాంబాద్ లో అందుకున్న విశిష్ట ఉపాధ్యాయులు వీరు. పదవీ విరమణ వరకు కూడా వారికి వారే సాటి అని గవిని రాంరెడ్డి నిరూపించుకున్నారు. ఒకవైపు ఉపాధ్యాయ బాధ్యతలను విజయవంతంగా మోస్తూనే సంఘ కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొనేవారు. 1996లో ఏపీటీఎఫ్ సంఘంలో చేరి వివిధ బాధ్యతల నిర్వహణపై దృష్టి సాధించారు. ఒకవైపు గురువు బాధ్యతను మోస్తూ 2002లో ఏపీటీఎఫ్ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక తదనంతరం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. టిఆర్టిఎఫ్ లో అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా విజయవంతంగా బాధ్యతలను నిర్వహించారు.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు వరంగల్ సిపి



**వరంగల్, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా క్రికెట్ ఇతర బెట్టింగ్లో పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్ పై అవగాహన కల్పించుటకు ప్రకటన చేశారు.

## మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలి.



**మంచిర్యాల జిల్లా.ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణలోని అణగారిన వర్గాలకు స్వరాజ్యాస్థాపన దిశగా బీసీ, ఎస్సీ, ఎస్టీ లు రాజ్యాదికారం సాధించాలనే లక్ష్యంతో పూలే, అంబేద్కర్ వారసుడు డాక్టర్ విశారాదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్రను ఈ నెల 14 వా తేదీన ఆదిలాబాద్ నుండి ప్రారంభించబోతున్న సందర్భంగా రామకృష్ణా పూర్ సూపర్ బజార్ చౌరస్తా లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసి రైట్స్ %౮% రాజ్యాధికార సాధన ఆధ్వర్యంలో మా భూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాలకు స్వరాజ్యాన్ని అందించే దిశగా డాక్టర్ విశారాదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను ప్రారంభించబోతున్నారని,ఈ రథయాత్రకు బీసీ,ఎస్సీ, ఎస్టీ నాయకులు మద్దతిచ్చి రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి పట్టణ అధ్యక్షుడు మాదాసు రాజు,బీసీ నాయకులు రమేష్,దర్మాసమాజ్ పార్టీ జిల్లా నాయకులు జంగంపెల్లి రామస్వామి,నందిపాటి రాజు,నాయకులు కనకరాజు,డప్పు కళాకారుడు ఆసం లింగయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అల్లి నర్సయ్య, లు పాల్గొన్నారు.

# పాపన్నపేట డిసిసిబి బ్యాంకు ఉత్తమ ప్రతిభ అవార్డు...



**పాపన్నపేట, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2024, 25 సంవత్సరానికి పాపన్నపేట బీసీసీబీ బ్యాంక్ కు ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. ఈ మేరకు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సీఈవో శ్రీనివాస్, డిడిఎం లు కృష్ణ తేజ, నిఖిల్ కుమార్ ల చేతుల మీదుగా సోమవారం పాపన్నపేట బ్యాంక్ మేనేజర్ కిషన్ సంగారెడ్డిలో ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, తాను పాపన్నపేట బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టినప్పుడు 39 కోట్ల బిజినెస్ కొనసాగేదని తాము వచ్చాక 51.5 కోట్లకు బిజినెస్ తీసుకెళ్లామని వెల్లడించారు. 35 శాతం అభివృద్ధి సాధించిందని ఆయన వివరించారు. ఉమ్మడి జిల్లాలో తమ బ్యాంకుకు ఉత్తమ ప్రతిభ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. తమ బ్యాంకులో గోల్డ్ లోన్, లాంగ్ టర్మ్ తదితర రుణాలు పెద్ద ఎత్తున అందిస్తున్నామని వెల్లడించారు. బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నామని తులం బంగారం కు 58 వేల వరకు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. తాము బ్యాంకును ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కిషన్ ను పాపన్నపేట యువజన నాయకుడు లింగంపేట నరేందర్ గౌడ్ అభినందించారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**పాపన్నపేట, ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన గత కొద్ది రోజుల క్రితం మరణించిన బాధిత కుటుంబాలు కొత్తపల్లి సొసైటీ చైర్మన్ తార్ల రమేష్ గుప్త,సతీమణి సునీత ప్రమాదవశాత్తు మరణించగా వారి నివాసానికి వెళ్లి రమేష్ గుప్తా,కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా దౌలాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రాజా శ్రీధర్ రెడ్డి, గారి కుమారుడు రాజా శ్రీకాంత్ రెడ్డి,కుటుంబ సభ్యులను, అదేవిధంగా కుర్తివాడ గ్రామంలో పట్లోళ్ల చంద్రప్ప,మరణించగా వారి కుమారుడు పట్లోళ్ల నాగరాజు,వారి కుటుంబ సభ్యులను మరియు వద్దేపల్లి దేవి రెడ్డి,కుటుంబ సభ్యులు సోదరుడు వద్దేపల్లి సంజీవరెడ్డి, ని పరామర్శించారు మరియు లక్ష్మీ నగర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబలకు మనోధైర్యాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, నాయకులు జంగం సతీష్, మల్లప్ప,నర్సింలు గుప్తా, గౌస్ పాషా,శ్రీకాంతప్ప, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, నాయకులు ఏగొండ, బాల్వాతరావు, రాజేందర్, శ్రీధర్,నరేష్,,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ కిరణం శ్రీరామనవమి ప్రత్యేక సంచిక విడుదల..



**బషీర్ బాగ్, ఏప్రిల్ 08 ఏప్రిల్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఆదర్శ కిరణం సంపాదకులు వంగాల బాలరాజు గౌడ్ చేతుల మీదుగా ఆదర్శ కిరణం శ్రీరామనవమి ప్రత్యేక సంచికను ఆవిష్కరించి మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఆదర్శ కిరణం మాసపత్రిక బడుగు బలహీన వర్గాల గొంతుకగా పనిచేస్తుందని అన్నారు. బీసీల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యురాలు బాలమ్మ, ప్రభంజనం ఎడిటర్ వేణుగోపాల్, రాజేంద్రప్రసాద్, మంజుల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వరుసగా ఐదురోజు బంగారం ధర ఢమాల్.. హైదరాబాద్‌లో ఎంత తగ్గిందంటే..?

ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):న్యూఢిల్లీ,
ఇటీవల రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధరలు దిగివస్తున్నాయి. వరుసగా ఐదోరోజు పసిడి ధరలు దిగివచ్చాయి. డిమాండ్ పడిపోవడంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 99.9 ప్యూరిటీ గోల్డ్ ధర రూ.200 వరకు తగ్గింది. దాంతో తులం బంగారం ధర రూ.91,250కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.200 తగ్గి తులానికి 90,800కి చేరుకుంది. మరో వైపు ఇటీవల దిగివచ్చిన వెండి ధరలు మాత్రం మంగళవారం పెరిగాయి. రూ.200 పెరిగి కిలో.. రూ.92.700కి పెరిగింది. విదేశీ మార్కెట్లలో స్పాట్ బంగారం 0.82 శాతం పెరిగి ఔన్సుకు 3,007.60 డాలర్లకు పెరిగింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ రూపాయి బలహీనత కారణంగా



వెండి ధర పెరిగిందన్నారు. పెట్టుబడిదారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని.. డాలర్ ఇండెక్స్ 102 వద్ద స్థిరంగా ఉందన్నారు. ఇది బులియన్ ధరలపై పెద్దగా ప్రభావం చూపలేదన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లోని సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ మార్కెట్‌లో పాల్గొనే వారంతా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ తాజా పాలసీ సమావేశం నిర్ణయాలతో పాటు స్థూల ఆర్థిక డేటా కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ఆసియా ట్రేడింగ్ స్పాట్ సిల్వర్ ఔన్స్‌కు 0.69శాతం పెరిగి 30.29 డాలర్లకు చేరింది. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 22 క్యారెట్స్ గోల్డ్ తులానికి రూ.82,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.89,730కి చేరింది. మరో వైపు వెండి ధర కిలోకు రూ.1.03లక్షలు పలుకుతున్నది.

## నష్టాల నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు.. 74వేల ఎగువన సెన్సెక్స్..!



ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):న్యూఢిల్లీ,
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నాటి నష్టాల నుంచి కోలుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. చైనా సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించడంతో వాణిజ్య యుద్ధం భయాల మధ్య మార్కెట్లు ఒక్కసారిగా భారీగా పతనమయ్యాయి. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల పవనాలతో మార్కెట్లు.. దేశీయ మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి. కిందటి సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 73,424.92 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 74,859.39 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరింది.చివరకు 1,089.18 పాయింట్లు లాభంతో 74,227.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,968 షేర్లు లాభపడ్డాయి. మరో 843 షేర్లు పతనం కాగా.. మరో 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, సిప్లా, భారత్ ఎలక్ట్రానిక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. పవర్ గ్రిడ్ నష్టపోయింది. క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్‌ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ, రియాల్టీ, టెలికాం, మీడియా రెండు నుంచి 4శాతం వరకు పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.8 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ రెండుశాతం వరకు పెరిగాయి.

## ఆ ఎలక్ట్రిక్ స్కూటర్ పై రూ.40 వేల తగ్గింపు..

ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):న్యూఢిల్లీ,
వీడా వీ2 సిరీస్ స్కూటర్లు వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కంపెనీ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో రూ.40 వేల తగ్గింపును ప్రకటించింది. వీటిలో వీడా వీ2 లైట్, ప్లస్, ప్రో అనే మూడు రకాలు ఉన్నాయి. వీడా వీ2 లైట్ అత్యంత తగ్గింపు ధరకు లభిస్తుంది. దీనిలో 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. పూర్తి సింగిల్ చార్జింగ్ పై సుమారు 94 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గరిష్టంగా గంటకు 69 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. రైడ్, ఎకో అనే రెండు రకాల మోడ్ లతో ఆకట్టుకుంటోంది. ఏడు అంగుళాల టీఎఫ్ టీ టచ్ స్క్రీన్ డిస్ ప్లేతో సహా ఆధునిక ఫీచర్లు బాగున్నాయి.వీ2 ప్లస్ లోని 3.44 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ సుమారు 143 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది. అలాగే వీ2 ప్రోలో 3.94 కేడబ్ల్యూహెచ్



బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జ్ పై 165 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. వీ2 సిరీస్ లోని రెండు మోడళ్లలో రిమూవబుల్ బ్యాటరీ ప్యాక్ లు ఉన్నాయి. వీటిని ఆరు గంటల్లో దాదాపు 80 శాతం చార్జింగ్ చేయవచ్చు. ప్రత్యేకతల విషయానికి వస్తే వీడా వీ2 స్వింగ్ ఆర్మ్ పై అమర్చిన పీఎంఎస్ మోటారుతో శక్తిని పొందుతుంది. దీని నుంచి 6 కేడబ్ల్యూ (8 బీహెచ్పీ) శక్తి, 26 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. వీ2 ప్లస్, ప్రో మోడళ్లు ఎకో, రైడ్, స్పోర్ట్స్, కస్టమ్ అనే నాలుగు రకాల మోడ్ లను పొందుతాయి. ప్లస్ గరిష్టంగా గంటకు 85 కిలోమీటర్లు, ప్రో 90 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెడుతుంది. వీడా వీ1 ఎలక్ట్రిక్ స్కూటర్ మాదిరిగానే వీ2 సిరీస్ వాహనాలు కనిపిస్తాయి. వీటి మధ్య డిజైన్ పరంగా చిన్న తేడాలు మాత్రమే ఉంటాయి. కానీ రెండు కొత్త రంగులైన మాట్టే నెక్సస్ బ్లూ గ్రే, గ్లోసీ స్పోర్ట్స్ రెడ్ లలో ఆకట్టుకుంటున్నాయి. ఐదేళ్లు లేదా 50 కిలోమీటర్ల వారంటీతో కొత్త స్కూటర్ అందుబాటులోకి వచ్చింది. అలాగే బ్యాటర్ ప్యాక్ లు మూడేళ్లు లేదా 30 వేల కిలోమీటర్ల వారంటీతో వస్తాయి. క్రూయిజ్ కంట్రోల్, కీలెస్ ఎంట్రీ, రీజెనరేటివ్ బ్రేకింగ్ తదితర అదనపు ప్రత్యేకతలు ఉన్నాయి. వీ2 ఖాతాదారులు దేశవ్యాప్తంగా 250 కంటే ఎక్కువ నగరాల్లో ఉన్న 3100 చార్జింగ్ స్టేషన్ల బ్రాండ్ నెట్ వర్క్ ను యాక్సెస్ చేయవచ్చు.

## ప్రియాన్ష్ శతక గర్జన.. ఛేదనలో మళ్లీ చేతులెత్తేసిన చెన్నై

ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ముల్లనూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య(103) మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసిన పంజాబ్.. మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 201కే కట్టడి చేసింది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించని సీఎస్కే మళ్లీ విఫలమైంది. ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్), ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) పోరాడారు. ఆఖర్లో ఎంఎస్ ధోనీ(22) ధనాధన్ ఆడినా ఓటమి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై.. బ్యాటింగ్‌లో ఉతికారేయలేక వరుసగా మూడో ఓటమి మూటగట్టుకుంది.సొంత ఇలాకాలో పంజాబ్ కింగ్స్ పంజా విసిరింది. రాజస్థాన్ చేతిలో ఓటమి నుంచి తేరుకున్న పంజాబ్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించి.. మ్యాచ్‌ను సొంతం చేసుకుంది ప్రియాన్స్ ఆర్య() విధ్వంసక శతకం.. శశాంక్ సింగ్(54 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచిన్ రవీంద్ర(36) ధాటిగా ఆడాడు.కానీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన



కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(1) ఫెర్గూసన్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 62 వద్ద రెండో వికెట్ పడడంతో.. ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్)లు మూడో వికెట్‌కు 90 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే.. దూబేను బౌల్డ్ చేసిన ఫెర్గూసన్ చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్ ధోనీ(22), 19వ ఓవర్లో 4, 6 బాదడంతో సీఎస్కే స్కోర్ 190 దాటింది. యశ్ ఠాకూర్ వేసిన 20వ ఓవర్ తొలి బంతికే ధోనీ ఔటయ్యాడు. ఆఖరి ఓవర్లో 9 రన్స్ మాత్రమే రావడంతో చెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

## రహానే, రింకూ పోరాటం వృథా.. ఉత్కంఠ పోరులో లక్నోదే విజయం

ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఐపీఎల్ 18వ సీజన్‌లో మరో భారీ స్కోరింగ్ మ్యాచ్. ఓపెనర షాన్ మార్ష్(81) విధ్వంసానికి నికోలస్ పూరన్(87 నాటౌట్) ధనాధన్ ఇన్నింగ్స్ తోడవ్వడంతో కొండంత స్కోర్ కొట్టిన లక్నో సూపర్ జెయింట్స్‌నే విజయం వరించింది. ఈడెన్ గార్డెన్స్‌లో ఆద్యంత ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో లక్నో 4 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై జయభేరి మోగించింది.239 పరుగుల ఛేదనలో కెప్టెన్ అజింక్యా రహానే(61), వెంకటేశ్ అయ్యర్(45)ల జోరుతో 163-3తో పటిష్ట



స్థితిలో నిలిచింది కోల్‌కతా. అయితే.. శార్దూల్ ఠాకూర్(2-52), అవేశ్ ఖాన్‌ల విజృంభణతో వరుసగా వికెట్లు కోల్పోయింది. రింకూ సింగ్(38 నాటౌట్) మెరుపులతో గెలుపు వాకిట నిలిచిన డిఫెండింగ్ ఛాంపియన్ 234కే పరిమితమైంది. రవి బిష్ణోయ్ వేసిన 20వ ఓవర్లో రింకూ 2 ఫోర్లు, ఒక సిక్సర్ బాదినా జట్టును గెలిపించలేకపోయాడు. సొంత గడ్డపై వరుసగా రెండో ఓటమి

# స్పోర్ట్స్

## టీ20ల్లో పాండ్యా వరుస రికార్డులు..

భారత్ నుంచి ఒకేఒక్కడు అంతర్జాతీయంగా ఈ మైలురాయిని అధిగ



ఏప్రిల్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):న్యూఢిల్లీ,
ఐపీఎల్ 18వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ షోతో అదరగొడుతున్నాడు. బ్యాటుతో, బంతితో విధ్వంసం సృష్టిస్తూ వరుసగా రికార్డులు నెలకొల్పుతున్నాడు. మొన్నటికి మొన్న 5 వికెట్లు తీసి టీ20ల్లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన పాండ్యా.. ఈసారి ఆల్‌రౌండర్ విభాగంలో చెక్కుచెదరని రికార్డు సాధించాడు. పొట్టి క్రికెట్‌లో 5వేల పరుగులు బాదడమే కాకుండా 200లకు పైగా వికెట్లు పడగొట్టాడీ ముంబై ఇండియన్స్ సారథి. తద్వారా ఈ ఘనతకు చేరువైన తొలి భారత క్రికెటర్‌గా గుర్తింపు సాధించాడు పాండ్యా.వాంఖడేలో రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పాండ్యా రెచ్చిపోయాడు. తొలుత బంతితో విజృంభించిన అతడు ఒకే ఓవర్లో విరాట్ కోహ్లీ, లియాం లివింగ్‌స్టోన్‌లను పెవిలియన్ పంపాడు. అనంతరం 222 పరుగుల ఛేదనలో 99కే 4 వికెట్లు పడిన దశలో ముంబై కెప్టెన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. ఓటమి ఖాయమనుకున్న దశలో తిలక్ వర్మతో కలిసి బౌండరీలతో విరుచుకుపడ్డాడు.87 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పాండ్యా 42 పరుగులు చేసి ఔటయ్యాడు. దాంతో, టీ20ల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్న పాండ్యా.. బౌలర్‌గా 200 వికెట్ల క్లబ్‌లో చేరి రికార్డు సృష్టించాడు. అయితే.. అతడు రాణిస్తున్నా సరే ముంబై మాత్రం ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. వరుస ఓటములతో అట్టడుగున నిలిచిన మాజీ ఛాంపియన్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది.